76వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
SSC Pass/Inter Fail
Govt Approved Courses
MLT, Nursing, Physiotherapy
INTER in 1 Year
MEDICAL COURSE
Admission Guidance
DMLT, Optometry, Radiology, Anesthesia, Operation Theatre, BPT, MPT, Many Courses
SADHANA
Cell: 9703831608

78 INDIA Independence
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మాదాపూర్‌లో శ్వాస హాస్పిటల్స్ వారి
శ్వాస అలర్జీ - ఆస్తమా & లంగ్ కేర్ సెంటర్
పిల్లలలో గానీ, పెద్దల్లో గానీ
ఎంతకీ తగ్గని శ్వాస సమస్యలు,
చర్మ సమస్యలు, తుమ్ములు,
దగ్గు, తెమడ, ఆయాసం,
పిల్లికూతలు, సైనస్, టాన్సిల్స్,
ఎడినాయిడ్స్, ముక్క దిబ్బడ, గురక,
కళ్ళ దురదలు, ఒళ్లు దురదలు...
ఏదో ఒకటి పడకపోవడం,
ఏ పని చేసినా అలసిపోవడం
ఇవన్నీ అలర్జీ- ఆస్తమా లక్షణాలే...
ఆస్తమాపై జాతీయ అవార్డు గ్రహీత
డా॥ విష్ణున్ రావు వీరపనేని
అలర్జీ - ఆస్తమా - గురక వైద్య నిపుణులు
శ్వాస® హాస్పిటల్
నారాయణగూడ
ఫ్లైఓవర్ పక్కన,
Ph: 9676760000
మాదాపూర్
1710 పిల్లర్ ఎదురుగా
Ph: 9000241170
హైద్రాబాద్
www.swasahospitals.com
www.youtube/swasahospital

ఎనీ డ్రగ్.. ఎనీ వేర్.. చిటికెలో పంపిణీ

ఫుట్‌బాల్ ఆటగాడి చీకటి దందా

నైజీరియన్ సహా ఇద్దరు అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్స్ అరెస్ట్

రూ. 1.1 కోట్ల విలువైన వివిధ డ్రగ్స్ స్వాధీనం

వివరాలు తెలిపిన హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో: దేశంలోకి వివిధ పనుల నిమిత్తం వచ్చి.. తమ దేశానికి చెందిన వారి నుంచి డ్రగ్స్ సేకరించి దానిని వివిధ ప్రాంతాల్లోని డ్రగ్ విక్రేతలకు సరఫరా చేస్తున్న ఫుట్‌బాల్ ఆటగాడైన ఒక నైజీరియన్‌ను, మరో ఇద్దరు అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్లను బుధవారం హెచ్‌న్యూ, బంజారాహిల్స్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.1.1 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని సీసీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఒఫోజో సండే ఎజోకా అలియాస్ ఫ్రాంక్ కెమికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా చేసి, 2016లో స్పోర్ట్స్ వీసాపై భారత్‌కు వచ్చాడు. ఢిల్లీలో కొన్నాళ్లు ఆల్ స్టార్స్ ఆఫ్రికన్ స్పోర్ట్స్ క్లబ్ తరపున ఫుట్‌బాల్ ఆడాడు. 2018లో తన మకాంను బెంగళూరుకు మార్చి.. అక్కడ కూడా ఫుట్‌బాల్ ఆడాడు. తన విలాసవంతమైన జీవితానికి ఆదాయం సరిపోకపోవడంతో ఇతర ఆదాయ వనరులపై దృష్టి మళ్లించాడు. అదే సమయంలో అతడికి బెంగళూరు కేంద్రంగా డ్రగ్స్ దందా చేసే మరో నైజీరియన్ పరిచయమయ్యాడు. ఇద్దరు కలిసి డ్రగ్ దందాను ప్రారంభించారు. కొందరు నైజీరియన్ల వద్ద తక్కువ ధరకు డ్రగ్స్ కొనుగోలు చేసి.. దానిని బెంగళూరు, హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు విక్రయించారు. ఇలా పలువురు డ్రగ్ పెడ్లర్స్‌కు డ్రగ్ సరఫరా చేయడం ప్రారంభించారు. 2022లో మధ్యప్రదేశ్‌కు చెందిన ఆన్స్ ఖాన్‌తో పరిచయం ఏర్పడింది. ఇతడు కొన్నాళ్లు బెంగళూరులో ఉండి.. ఆ తరువాత హైదరాబాద్‌కు మకాం మార్చాడు. ఆన్స్ ఖాన్ కార్లను విక్రయించే వారి వద్ద మెకానిక్‌గా పనిచేశాడు. పికప్, డెలివరీ డ్రైవర్‌గా పనిచేస్తూ డ్రగ్‌కు అలవాటు పడ్డాడు. 2023లో కొలకత్తకు చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. ఆమెకు కూడా డ్రగ్ అలవాటుంది. ఎజోకాకు డ్రగ్స్ ఆర్డర్ ఇవ్వడంతో నగరానికి వచ్చి ఆన్స్‌ఖాన్‌కు అందించేవాడు. వాట్సాప్, వాయిస్ మెసేజ్‌లతో పోలీసులకు దొరకకుండా డ్రగ్ దందా చేస్తున్నారు. ఈ దందాలో తన సోదరుడైన సైఫ్‌ఖాన్‌ను దింపిన ఆన్స్.. అతడిని డ్రగ్ డెలివరీ బాయ్‌గా వాడుతున్నాడు. వ్యాగనార్ కారులో డ్రగ్స్ పెట్టుకొని అవసరమైన వారికి సైఫ్ సరఫరా చేస్తున్నాడు. వీరి దందాకు సంబంధించిన సమాచారం హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్‌న్యూ) కు అందడంతో ఇన్‌స్పెక్టర్లు డానియేల్, శ్రీనివాస్, ఎస్సై వెంకటరాములు బంజారాహిల్స్‌లో స్థానిక పోలీసుల సహకారంతో పట్టుకున్నారు. వీరి నుంచి 36 గ్రాముల కొకైన్, 140 గ్రాముల ఎండీఎంఏ, 32 గ్రాముల చెరస్, 41 గ్రాముల ఎంఈఓడబ్ల్యూ, 9 ఎక్స్‌టసీ పిల్స్, ఆరు ఎల్‌ఎస్‌డీ బోల్ట్స్‌తో పాటు ఒక కారు, వేయింగ్ మిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌న్యూ బృందాన్ని సీపీ అభినందిస్తూ, రూ. 3 లక్షల రివార్డును అందజేశారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు నందగిరిహిల్స్ పంచాయితీ

హైడ్రా కమిషనర్‌పై గురుబ్రహ్మానగర్ బస్తీ వాసుల ఫిర్యాదు

సిటీబ్యూరో: హైడ్రా కమిషనర్ రంగనాథ్, వెస్ట్‌జోన్ పోలీసులు, నందగిరి హిల్స్ లే అవుట్ కాలనీ వాసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురుబ్రహ్మానగర్ బస్తీవాసులు బుధవారం ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి ఫిర్యాదు చేశారు. ఇండ్లకు అడ్డుగా గోడలు కట్టడంతో పాటు అక్రమ కేసులు పెట్టారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. చైర్మన్ వారితో మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్, హైడ్రా కమిషనర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ నుంచి నివేదిక తీసుకొని చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారు.

సైబర్‌నేరగాళ్ల ఖాతాల్లో రూ. 27 లక్షలు ఫ్రీజ్

సిటీబ్యూరో: ట్రేడింగ్ పేరుతో సైబర్‌నేరగాళ్లు వేసిన వలలో చిక్కుకొని రూ.1,31,57,363 కోల్పోయిన బాధితుడి ఖాతాల్లోకి తిరిగి రూ.27 లక్షలు రప్పించినట్లు సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై ఇన్‌స్పెక్టర్ బోస్ కిరణ్ బృందం ఆయా బ్యాంకులకు నోటీసులు జారీ చేశారని, సైబర్ నేరగాళ్లకు చెందిన వివిధ ఖాతాల్లోని రూ. 27 లక్షలు ఫ్రీజ్ చేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఫ్రీజ్ అయిన ఖాతాల నుంచి బాధితుడి ఖాతాకు రూ. 27 లక్షలు బదిలీ అయినట్లు డీసీపీ తెలిపారు. సైబర్‌నేరం జరిగితే వెంటనే 1930కు కాల్ చేయాలని డీసీపీ సూచించారు.

చైన్‌స్నాచర్ చేతిలో కత్తిపోటుకు గురైనా, పట్టువీడకుండా ధైర్యంగా నిందితుడిని పట్టుకుని, విధి నిర్వహణలో నిబద్ధతను చాటుకుని, ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ ఫర్ గలంట్రీ (పీఎంజీ)కు ఎంపికైన హెడ్‌కానిస్టేబుల్ చదువు యాదయ్యను అభినందిస్తున్న సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి..

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE:: MEDCHAL MALKAJGIRI DISTRICT AT MEDCHAL
O.S.No. 25 of 2023
Between:
Sri Abram Pedda Ramayya Yadav ... Plaintiff
AND
Sri Sagiraju Suryanarayana Raju ... Defendant
To (Defendant) Sri Sagiraju Suryanarayana Raju, S/o. Sri Subba Raju, Aged about: 50 years, Occ:Business, R/o. H.no.194/A, First Floor, Kalyan Nagar, Phase-I, Hyderabad-500 038.
Whereas the plaintiff filed the above suit in OS No.25 of 2023 with a prayer to direct the Defendant to execute Registered Sale Deed in favour of the Plaintiff duly transferring all his rights in and over the suit Schedule Property to complete his part of obligation as agreed in the Agreement of Sale dated 20-01-2020 under law of specific performance and to grant injunction and other reliefs. You are required to show cause this summon to appear on 30-08-2024 at 10.30 a.m. in the forenoon either in person or by a Pleader/ Advocate duly instructed, as to why the relief prayed for should not be granted. Take summon that incase of default the Suit will be heard and determined in your absence.
// IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL - MALKAJGIRI DISTRICT AT: MEDCHAL //
Sd/- M/s. D.RAJASEKHAR, VINOD LAHOTI T.SRIGIRI BHANU SREE & ASSOCIATE ADVOCATES
office at: Flat No.F2,H.No.1-4-72/1/F2, 2nd Floor, Samskruthi Nest, Vasanth Vihar Colony, Capt. Veera Raja Reddy Marg, Street No.8, Habsiguda, Hyderabad-500 007. Mob: Nos.8886102030 & 9885102030 Maild id:rajasekhardonthu@gmail.com

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
IMAGE BUSINESS MACHINES
The Complete Copier House
brother at your side | hp Business Partner | Canon
EPSON | KYOCERA | KONICA MINOLTA
S.D. Road, Sec'bad. Ph: Cell: 9533334444
Web: www.imageindia.com

'ఆ భూస్వామిపై చర్యలు తీసుకోండి'

లంబాడ హక్కుల పోరాట సంఘం నాయకులు

శంషాబాద్ రూరల్, ఆగస్టు 14: గిరిజన బాలికపై లైంగికదాడి చేసిన భూస్వామి కృష్ణారెడ్డి, అతడికి సహకరించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి, పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి, శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని లంబాడ హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్, జిల్లా అధ్యక్షుడు హుమ్లా నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన భూస్వామి కృష్ణారెడ్డి తన వ్యవసాయ పొలంలోకి కూలీ పనికి వెళ్లిన ఎర్రకుంట తండాకు చెందిన గిరిజన బాలిక(13)కు యామమాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడని, బాధిత బాలిక గర్భం దాల్చిందన్నారు. కృష్ణారెడ్డితో పాటు గ్రామానికి చెందిన కొంతమంది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు బాలిక తల్లిదండ్రులను భయపెట్టి.. కొత్తూరు మండల కేంద్రంలోని ఓ దవాఖానలో ఆబార్షన్ చేయించారని, వైద్యుడు రంజీత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవడంతో పాటు దవాఖానను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. 78 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో నేటికి ఎస్సీ, ఎస్టీల బాలికలపై లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయని, అగ్ర వర్ణాలకు చెందిన వారిపై చర్య లు తీసుకోవడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో లైంగిక దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

లైంగిక దాడి చేసిన వ్యక్తి అరెస్టు

గిరిజన బాలికపై లైంగికదాడి చేయడంతో పాటు సదరు బాలిక గర్భం తీయించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావు తెలిపారు. శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన మన్నే కృష్ణారెడ్డి వ్యవసాయ పొలంలో కూలీ పనులు చేసేందుకు ఎర్రకుంట తండాకు చెందిన గిరిజన బాలిక (13) వెళ్లింది. బాలికకు మాయమాటలు చెప్పిన కృష్ణారెడ్డి గత కొంతకాలంగా లైంగిక దాడికి పాల్పడుతున్నాడు. సదరు బాలిక గర్భం దాల్చింది. కొత్తూరు మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లి గర్భం తీయించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ప్రైవేటు దవాఖాన వైద్యుడిపై, లైంగికదాడికి పాల్పడిన కృష్ణారెడ్డితో పాటు అతడికి సహకరించిన వారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు.

PRATHIBHA DEGREE & P.G.COLLEGES
ESTD.1999 Co-Ed Code : 11161 (Affiliated to O.U) Women's Code : 12112
Independence Day Greetings to All
B.Com : Computer Applications, Finance
B.C.A. : Bachelor of Computer Applications
B.B.A. : Analytics, Business Administration
B.Sc : MPC's, MSC's MEC's, MSD's, MB.C.BT, MB.C Nutrition
B.A. : History, Economics, Political Science
M.Com : Finance
DEGREE + IAS (3 YEARS INTEGRATED COURSE)
Pillar No.A-814, KUKATPALLY. Ph : 9618254567

4 వేల మందితో పంద్రాగస్టుకు బందోబస్తు

డెకాయి ఆపరేషన్లతో సిటీలో స్నాచింగ్‌లు తగ్గాయి

సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

సిటీబ్యూరో, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ): గోల్కొండ కోటలో గురువారం నిర్వహించే పంద్రాగస్టు వేడుకలకు 4 వేల మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అదనంగా గ్రేహౌండ్స్, ఆక్టోపస్ టీమ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. నగరంలో చైన్, సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు పూర్తిగా అదుపులోకి వచ్చాయన్నారు. వాటిని పూర్తిగా అణిచివేస్తామన్నారు. స్నాచర్లను పట్టుకోవడానికి నిర్వహించిన డెకాయి ఆపరేషన్లు సత్ఫలితాలిచ్చాయన్నారు. ఈ డెకాయి ఆపరేషన్లతో 27 మంది స్నాచర్లను పట్టుకున్నామన్నారు. డెకాయి ఆపరేషన్‌లో రెండుసార్లు పోలీసులు ఫైర్ ఓపెన్ చేశారని గుర్తు చేశారు. స్నాచర్లతో పాటు రిసీవర్ల ఆట కూడా కట్టించామని సీపీ వెల్లడించారు.

స్వాతంత్ర్య వేడుకలు.. ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం (నేడు) గోల్కొండ కోట పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా సాధారణ ట్రాఫిక్‌కు రామ్‌దేవ్‌గూడ నుంచి గోల్కొండ కోటకు వెళ్లే రోడ్డు మార్గాన్ని ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మూసివేస్తున్నట్లు వెల్లడించారు. వేడుకలకు వచ్చే అతిథులు, ప్రముఖులు, సాధారణ ప్రజల కోసం కేటాయించిన కారు పాస్‌లను వాహనం అద్దానికి ఎడమ వైపు అతికించాలని సూచించారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే వేడుకల సందర్భంగా ఉదయం 8 నుంచి 10 గంటల వరకు తివోలి జంక్షన్ వద్ద నుంచి బ్రూక్ బండ్, ఎన్‌సీసీ జంక్షన్ల వైపు ట్రాఫిక్‌ను మళ్లిస్తారు.

రాజ్‌భవన్ పరిసర ప్రాంతాల్లో..

సోమాజిగూడలోని రాజ్‌భవన్‌లోనిర్వహించే ఎట్ హోం కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరుపుతారు. దీంతో సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల మధ్య రాజ్‌భవన్ మార్గంలో వెళ్లే ప్రజలు ప్రత్యామ్నాయ రూట్‌లో వెళ్లాలని పోలీసులు సూచించారు.

బాలిక కిడ్నాప్.. నిందితుడి అరెస్టు

శేరిలింగంపల్లి: బాలికను కిడ్నాప్ చేసిన నిందితుడిని కొద్ది వ్యవధిలోనే రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. రాయదుర్గం ప్రాంతానికి చెందిన బాలిక (8) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నది. బుధవారం మధ్యాహ్నం నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా.. గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆ బాలికను కిడ్నాప్ చేశాడు. బాలిక ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన పోలీసులు సీసీటీవీ పుటేజీని పరిశీలించి.. నిందితుడిని గుర్తించారు. అనంతరం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఖాజాగూడ సమీపంలో కిడ్నాప్‌నకు గురైన బాలికను కాపాడి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు కొంపల్లి ప్రాంతానికి చెందిన సెట్రింగ్ వర్కర్ శేఖర్‌గా గుర్తించారు.

సైబరాబాద్‌లో డ్రోన్‌లపై నిషేధం

సిటీబ్యూరో, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ): భారత ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో సైబరాబాద్ పరిధిలోని పలు చోట్ల డ్రోన్ కెమెరాలు ఎగురవేయడంపై నిషేధం విధిస్తూ సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్ తన సతీమని సుధేశ్ ధన్‌కర్‌తో కలిసి ఈ నెల 16న శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నెల 16 నుంచి 17వ తేదీ వరకు రెండు రోజుల పాటు ఆర్‌జీఐ, శంషాబాద్, నందిగామ, కొత్తూరు పోలీసు స్టేషన్ల పరిధిలో రిమోట్‌తో ఆపరేట్ చేసే డ్రోన్‌లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్స్ వంటి వాటిని ఎగురవేయడాన్ని నిషేధిస్తున్నట్లు సీపీ వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నిషేధిత రోజుల్లో డ్రోన్‌లను ఎగురవేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ (SAMB-II), హైదరాబాద్
1వ అంతస్తు, D.No.: 3-4-1013/A, CAC, TSRTC బస్ స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్, ఫోన్: 040-23147100 నుండి 23147107. ఇ-మెయిల్: sbi.18359@sbi.co.in
అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ టి.వీరభద్రరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఇమెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in, మొబైల్ నెం. 8688851234, ల్యాండ్ లైన్ నెం. (ఆఫీస్): 040-23147107.
స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/తాకట్టు పెట్టబడిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు M/s నవనీత స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత), ప్లాట్ నెం. 152, డి.నెం. 8-2-293/2-PN/152, రోడ్ నెం. 72, ప్రశాసన్ నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033 మరియు హామీదారులు: 1. శ్రీ శంకర్‌లాల్ అగర్వాల్, తండ్రి: శ్రీ మహవీర్ ప్రసాద్ అగర్వాల్, ప్లాట్ నెం. 152, డి.నెం. 8-2-293/82/PN/152, రోడ్ నెం. 72, ప్రశాసన్ నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033, 2. శ్రీ అనురాగ్ అగర్వాల్, తండ్రి: శ్రీ శంకర్‌లాల్ అగర్వాల్, ప్లాట్ నెం. 152, డి.నెం. 8-2-293/82/PN/152, రోడ్ నెం. 72, ప్రశాసన్ నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033 మరియు ఇం.నెం. 7-1-63, ప్లాట్ నెం. 303, ఎ బ్లాక్, మిల్లేనియమ్ అపార్ట్‌మెంట్స్, ధరమ్‌కరమ్ రోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్-500 016 నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి (DRT-1, హైదరాబాద్ ద్వారా జారీ చేయబడిన RC No. 322/2022 ప్రకారం) 13-08-2024 నాటికి రూ. 92,25,24,670.03 (తొంభై రెండు కోట్ల ఇరవై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల డెబ్భై రూపాయల మూడు పైసలు మాత్రమే) ప్లస్ దానిపై వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 20-09-2024న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. రిజర్వు ధర (1) రూ. 12,12,05,700/- మరియు బయానా రూ. 1,22,00,000/-
స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, బయానా, వేలం తేది మరియు సమయం మరియు బిడ్ పెంపుదల మొత్తం దిగువనీయబడినవి:
ఆస్తి ID : SBIN00007597550
శ్రీ శంకర్‌లాల్ అగర్వాల్ పేరున కలిగి ఉండి, ఎల్లగిరి గ్రామం, చౌటుప్పల్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ వద్ద గల సర్వే నెం. 157 మరియు 158 వద్దగల, ఎక. 4.10 గుంటలు మొత్తంలో ఎక. 3.39 గుంటలు లేదా 3.975 ఎకరాల విస్తీర్ణపు వ్యవసాయేతర ఖాళీ భూమి కలిగిన ఆస్తి (గమనిక: RDO, భువనగిరి ద్వారా ఎక. 3.39 గుంటల విస్తీర్ణం కొరకు 03-12-2015 తేదీనాటి ప్రొసీడింగ్స్ నెం. ఎ/9466/2015 ప్రకారం సదరు భూమి మార్చబడినది). సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఆస్తి (ఖాళీ భూమి), దక్షిణం: నేషనల్ హైవే (విజయవాడ-హైదరాబాద్), తూర్పు: రోడ్, పడమర: పొరుగువారి ఆస్తి (ఖాళీ భూమి).
రిజర్వు ధర : రూ .12,12,05,700/-; బయానా: రూ.1,22,00,000/-; బిడ్ పెంపుదల: రూ.1,00,000/-
వేలం తేది : 20.09.2024, వేలం సమయం: ఉ॥ 11.00 గం. నుండి మ॥ 12.00 గం.
గమనిక: 1. ఆస్తుల వివరాల కొరకు బ్యాంకే నియోగించబడిన అధీకృత అధికారి లేదా రిజొల్యూషన్ ఏజెంట్‌ను సంప్రదించండి. 2. బ్యాంక్ ఆస్తిని భౌతిక స్వాధీనం చేసుకుంది. 3. గ్రామ పంచాయతీ పన్నులు/మున్సిపల్ పన్నులు/ఆస్తి పన్నులు/నీటి పన్నులు/ఎల్లక్ట్రిసిటీ బిల్/ఏవేని ఇతర చట్టబద్ధ బకాయిలు సఫలీకృత బిడ్డరు భరించాలి. 4. కాగోరు కొనుగోలుదారులు బిడ్లు దాఖలు చేయుటకు ముందు పై విషయంలో తమ స్వంత విచారణలు చేసుకోవాల్సిందిగా సూచించబడుతున్నారు. 5. రిజిస్ట్రేషన్, బయానా, వేలం వివరాల కొరకు దర్శించండి: https://ebkray.in/eauction-psb/bidder-registration సర్వీస్ ప్రొవైడర్: మెసర్స్ PSB ఆలియన్స్, ఇ-ఆక్షన్ పోర్టల్: https://www.ebkray.in & టోల్‌ఫ్రీ నెం.: +91-8291220220, మెయిల్ ఐడి: support.ebkray@psballiance.com. వర్తించు స్టాంప్ డ్యూటీలు/అదనపు స్టాంప్ డ్యూటీ/ట్రాన్స్‌ఫర్ చార్జీలు, ఫీజు మరియు అన్ని చట్టబద్ధమైన/చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ చార్జీలు, ఫీజు మొదలగునవి కూడా కొనుగోలుదారే భరించాలి. గమనిక: ఆసక్తి గల బిడ్డరు ఇ-వేలం ముగిసేలోగా PSB ఆలియన్స్‌తో ప్రీ-బిడ్ బయానా డిపాజిట్ చేయాలి. ప్రీ-బిడ్ బయానా క్రెడిట్ PSB ఆలియన్స్ బ్యాంక్ ఖాతాలో చెల్లింపు స్వీకరణ మరియు ఇ-వేలం వెబ్‌సైట్‌లో అటువంటి సమాచారం అప్‌డేషన్ తర్వాత మాత్రమే బిడ్డరుకు ఇవ్వబడుతుంది. బ్యాంకింగ్ ప్రాసెస్ ప్రకారం దీనికి కొంత సమయం పడుతుంది. కనుక, బిడ్డర్లు తమ స్వంత ఆసక్తి మేరకు చివరి నిమిషంలో ఏవేని సమస్యలను నివారించుటకు ముందస్తుగా ప్రీ-బిడ్ బయానా మొత్తం దాఖలు చేయాల్సిందిగా సూచించబడుతున్నారు. 6. అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటు చేయబడిన లింక్‌ను చూడగలరు.
తేది: 14-08-2024, ప్రదేశం: హైదరాబాద్.
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
లీజినల్ ఆఫీస్ హైదరాబాద్ నార్త్
రికవరీ సెక్షన్, హైదరాబాద్, 1వ అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500 029.
డిమాండ్ నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)
దిగువ తెలిపిన రుణగ్రహీత/లు, సహ- రుణగ్రహీత & హామీదారులు బ్యాంక్ నుండి పొందిన రుణ సదుపాయాల అసలు మొత్తం మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు సదరు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA) గా వర్గీకరించబడినవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,